నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
12 ఆగస్టు 2026

# చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించాలి

## చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్





**తిమ్మాజిపేట మండలం ఆగస్టు 11 (నినాదం)**
అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజిపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల వయస్సుకు అనుగుణంగా వారి ఎత్తు, బరువు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ఇందుకోసం కేంద్రంలో అందుబాటులో ఉన్న ఎత్తు, బరువు కొలిచే పరికరాలను పరిశీలించారు. చిన్నారుల శారీరక ఎదుగుదలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న బాలామృతం పంపిణీపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలామృతం సకాలంలో సరఫరా అవుతున్నదా, అర్హులైన పిల్లలందరికీ నిర్ణీత పరిమాణంలో పంపిణీ చేస్తున్నారా, పంపిణీ వివరాలను రికార్డుల్లో నమోదు చేస్తున్నారా అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన ప్రతి చిన్నారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేరేలా చూడాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంపై కూడా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించడంతో పాటు, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న సేవల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, పోషకాహార లోపం ఉన్న పిల్లలను ముందుగానే గుర్తించి సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖల సహకారంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, పోషకాహార కార్యక్రమాల ప్రధాన లక్ష్యం తల్లులు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమేనని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టర్ సందర్శన సందర్భంగా అంగన్వాడీ కేంద్రం సిబ్బంది చిన్నారులకు అందిస్తున్న సేవలు, పౌష్టికాహార పంపిణీ, పిల్లల హాజరు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు, జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ శాఖ అధికారి డీఆర్‌ఓ పాండు వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రతను పాటిస్తూ చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్‌ఓ ఇంచార్జ్ సంక్షేమ శాఖ అధికారి పాండు, మండల స్థాయి గ్రామ సర్పంచ్ కవిత తదితరులు ఉన్నారు





# ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలి

## కళాశాల ప్రిన్సిపల్ భగావేని నరసింహులు

**కోడేరు ఆగస్టు 11( నినాదం)**
ప్రభుత్వము కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగమైన నరసింహులు అన్నారు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య మరియు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఈ సంవత్సరం నుండి కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు 12 నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాల వారం తల్లిదండ్రులకు తగ్గిందన్నారు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చక్కగా కళాశాలకు కళాశాలకు వచ్చి ప్రతి ఒక్కరూ ప్రయోజకులు కావాలని ఆయన



అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది జి వెంకట దాసు ప్రవీణ్ కుమార్ భోజియా నాయక్ చెరుకు వెంకన్న మూడవతు రవి బోధనేతర సిబ్బంది వంశీకృష్ణ శైలజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి సహకరించండి

## ఎమ్మెల్యే కసిరెడ్డి కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)**
తలకొండ పల్లి మండలం పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు స్వగ్రామం పడకల్ లో రాష్ట్ర ప్రభుత్వం బూర్గుల రామకృష్ణారావు విగ్రహం తో పాటు ఆడిటోరియం ఏర్పాటు చేయాలని కోరారు వారి స్వగ్రామం పడకల్ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అండర్ డ్రైనేజ్, సిసి రోడ్లు, వీధిలైట్లు, వెటర్నరీ హాస్పిటల్, గ్రామ పంచాయతీ నూతన బిల్డింగ్ నిర్మించుటకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే నీ కోరడం జరిగింది.అలాగే పడకల్ నుండి పెద్దూరు గేట్ వరకు బిటి రోడ్, తలకొండపల్లి నుండి పడకల్ మీదుగా రాయిచేడ్ వరకు బీటి రోడ్ మంజూరు చేయాలని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, పడకల్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విలేకరులపై అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన

## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల శాంతియుత ర్యాలీ

**అశ్వాపురం, ఆగస్టు 11( నినాదం):**
విలేకరులపై ఫిర్యాదులు చేస్తూ, వారికి రాజకీయ రంగు పులమడాన్ని నిరసిస్తూ అశ్వాపురం మండలానికి చెందిన విలేకరులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు మంగళవారం ఐక్యంగా నిరసన చేపట్టారు. జర్నలిస్టులపై కక్షసాధింపు ధోరణిని విడనాడాలని, సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నెల్లిపాక సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి ఇద్దరు విలేకరులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ నిరసన చేపట్టినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర విలేకరులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐతో మాట్లాడిన విషయాన్ని రాజకీయ కోణంలోకి లాగడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వృత్తికి రాజకీయ రంగు పులమడం, కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు నిరసనగా మంగళవారం గౌతమి నగర్ కాలనీ గేటు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించిన విలేకరులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. జర్నలిస్టులపై అనవసర ఫిర్యాదులు, వేధింపులకు పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం తహసీల్దార్ సూర్యప్రకాష్‌కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మణుగూరులోని డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులపై వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, బర్ల జోషి, ఉపాధ్యక్షుడు రెడ్డి మహేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తోట అశోక్, నాగేశ్వరరావు, ఓం ప్రకాష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి సాయి సంపత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బెల్లంకొండ పుష్పగిరి, వెలమ రాజేందర్‌తో పాటు వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై ఒత్తిళ్లు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

### దళిత జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడటం సరికాదు

### దళిత సంఘం నాయకుడు గద్దల రామకృష్ణ

**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం):**
జర్నలిస్టులపై ఒత్తిళ్లు, వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని దళిత సంఘం నాయకుడు గద్దల రామకృష్ణ అన్నారు. దళిత జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని కేసులు, వేధింపులకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని కోరారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని గద్దల రామకృష్ణ అన్నారు. వార్తలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన మార్గాల్లో వివరణ కోరవచ్చని తెలిపారు. అంతేకానీ జర్నలిస్టులను భయపెట్టేలా లేదా ఒత్తిడికి గురిచేసేలా వ్యవహరించడం తగదన్నారు.దళిత జర్నలిస్టులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగేలా చర్యలు ఉండకూడదని సూచించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా తమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. దళిత జర్నలిస్టులపై వేధింపులు కొనసాగితే వివిధ సంఘాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో స్పందిస్తామని హెచ్చరించారు.ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, వాస్తవాలను పరిశీలించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని దళిత సంఘం నాయకుడు గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రశ్నించే గొంతే మార్పుకు తొలి అడుగు

## ప్రజల ఐక్యతతోనే పాలకుల మెడలు వంచగలం... ఎర్రజెండా చూపే దారిలోనే సామాజిక, ఆర్థిక మార్పు

## చుంచుపల్లి, సుజాతనగర్‌లో హోరెత్తిన సీపీఐ ప్రజాచైతన్య యాత్ర

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






**కొత్తగూడెం (చుంచుపల్లి/సుజాతనగర్), ఆగస్టు 11 (నినాదం)**
ప్రశ్నించే ప్రతి గొంతు వెనుక ఒక సామాజిక చైతన్యం ఉంటుందని, ఆ చైతన్యానికి కమ్యూనిజమే దిశానిర్దేశం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం ప్రజలను సంఘటితం చేయడమే సీపీఐ లక్ష్యమన్నారు.సీపీఐ చేపట్టిన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా చుంచుపల్లి మండల కేంద్రంలో సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎండీ రజబ్ అలీ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కూనంనేని అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి చుంచుపల్లి, సుజాతనగర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు.

**ఐక్యతే ప్రజల అసలైన బలం**
ఒక్కొక్కరిగా ఉన్నప్పుడు బలహీనంగా కనిపించే ప్రజలు ఐక్యంగా నిలబడితే ప్రభుత్వాలనే కదిలించే శక్తిగా మారతారని కూనంనేని అన్నారు. విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయని పేర్కొన్నారు.కష్టపడి చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. నిరుద్యోగ యువతలో పెరుగుతున్న అసంతృప్తికి పాలకుల విధానాలే కారణమన్నారు.

**కార్పొరేట్లకు దేశసంపద.. సామాన్యుడికి భారాలా?**
దేశ సంపద కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని కూనంనేని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు అప్పగిస్తూ కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు నిత్యావసర ధరలు పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.

**"చీమలన్నీ ఏకమైతే సైన్యమే"**
"చలి చీమలన్నీ ఒక్కటైతే విప్లవ సైన్యంగా మారినట్లే.. బాధిత ప్రజలంతా ఐక్యమైతే ఏ ప్రభుత్వమైనా ప్రజల ముందు దిగిరావాల్సిందే" అని కూనంనేని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక మార్పుకు ఎర్రజెండానే మార్గదర్శకమని పేర్కొన్నారు.

**కొత్తగూడెం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కూనంనేని తెలిపారు. చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో రహదారులు, వంతెనలు, రవాణా సౌకర్యాలతో పాటు ఇతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, రాబోయే రెండు నెలల్లో కొత్తగూడెం కార్పొరేషన్‌తో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజల మధ్యే సీపీఐ.. ఉద్యమాలే ఆయుధం**
అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై రాజీ పడకుండా పోరాడటమే సీపీఐ విధానమని కూనంనేని స్పష్టం చేశారు. ప్రజాచైతన్య యాత్రలు కేవలం రాజకీయ కార్యక్రమాలు కాదని, ప్రజా సమస్యలను గుర్తించి భవిష్యత్ ఉద్యమాలకు పునాది వేసే కార్యక్రమాలని అన్నారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం మరింత బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, డి.వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి.వీరస్వామి, ఎస్.కె. ఫహీం తదితరులు పాల్గొన్నారు. యాత్ర బృందం సభ్యులు భూక్య శ్రీనివాస్, వరక అజిత్, రత్నకుమారి, ధనలక్ష్మి, షహీన్, షమీమ్, ఎం.డి. యూసుఫ్, బోయిన విజయ్, బండి నర్సింహా, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, మేదిని లక్ష్మి, దార లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## డోజర్ సహాయంతో చదును చేయిస్తున్న స్థానిక వార్డు సభ్యులు కంకల అలివేలు జంగయ్య

**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)**
కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ సత్య సాయి నగర్ లో ఉన్న బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక వార్డు సభ్యులు కంకల అలివేల జంగయ్య, ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు అలివేల జంగయ్య, మాట్లాడుతూ,గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి,మరియు పాలక మండలి సభ్యులు,ఆలయ కమిటీ సభ్యుల సలహాలతో బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వార్డు సభ్యులు కంకల అలివేలు జంగయ్య,తెలిపారు.



ఇందులో భాగంగా ఆలయ పరిసరాలు, భక్తులు రాకపోకలు సాగించే ప్రదేశాలను డోజర్ సహాయంతో చదును చేయిస్తు ఎత్తుపల్లాలు, మట్టి గుంతలు లేకుండా ప్రదేశాన్ని సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని వారు అన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, పార్కింగ్‌తో పాటు పలు సౌకర్యాలకు అనువుగా ఉండేలా ప్రదేశాన్ని సిద్ధం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన పనులను చేయిస్తున్నట్లు వార్డు సభ్యులు అలివేలు జంగయ్య, తెలిపారు.వేడుకలకు వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వార్డు సభ్యులు తెలిపారు. బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ప్రజల సహకారం తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టేపు బాలయ్య, విజయ డైరీ గ్రామ అధ్యక్షుడు కంకల శ్రీశైలం, వార్డు సభ్యులు మయని సమంత రాజశేఖర్,శివ, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**కోడేరు ఆగస్టు 11 (నినాదం )**
మండలంలోని సింగాయి పల్లి గ్రామంలో రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నాడు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి.చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వము కట్టుబడి ఉందని ఆయన సూచించారు ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు గుండియా వాలియ నాయక్ తండ సర్పంచ్ పార్వతి వెంకటస్వామి కర్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 12 ఆగస్టు 2026

# "జెన్ సిస్" కార్పొరేట్ వైద్యం పేరుతో ఘరానా దోపిడీ!!

**సంతానం లేని భార్యాభర్తల టార్గెట్‌గా వైద్యం పేరుతో నయాగారడీ**

**ఐవిఎఫ్ కార్పొరేట్ వైద్యం పేరుతో లక్షల్లో దోపిడీ చేశారంటున్న బాధితులు**

**8నెలల గర్భవతికి జెన్ సిస్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో అబార్షన్!, గర్భంలోనే శిశువు మృతి!!**

**సరైన వైద్య సేవ లేకపోవడంతోనే మహిళ గర్భాశయంలో పెరుగని శిశువు: బాధితుల ఆరోపణ**

**కొత్తపేట మెట్రో స్టేషన్ సమీపంలోని జెన్ సిస్ సంతాన సాఫల్య కేంద్రంలో సంఘటన**

**చైతన్యపురి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన బాధితులు**





**ఎల్బీ నగర్, ఆగస్ట్ 11,(నినాదం):** వైద్యం ఖరీదు అయిపోయింది. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వైద్యాన్ని వ్యాపారంగా మల్చిన కొన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో యజమాన్యాలు ఇష్టానుసారంగా ప్రజలను దోచుకుంటున్నాయి. వైద్యో నారాయణో హరి అనే పదానికి అర్థాన్ని మార్చేసి ఘరానా దోపిడీకి తెగబడుతున్నారు. గల్లీకో ఆసుపత్రిని తెరిచి అవసరం ఉన్న సందర్భాలను కాకున్నా అనవసర సందర్భాల్లో కూడా ప్రజల్ని వైద్యం పేరుతో పీడించి పిప్పి చేస్తున్నారు. వైద్యం కోసం వచ్చే బాధితులను నయానో భయానో భయపెట్టి లక్షలు దోచుకుంటూ చివరికి అన్యాయమే చేశారంటూ అనేక సందర్భాల్లో బాహ్య ప్రపంచానికి తెలిసిన సంఘటనలు వాస్తవ రూపాన్ని దాల్చాయి. ఇక రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ ప్రాంతంలో వైద్యం పేరుతో ఘరానా దోపిడీకి పాల్పడిన సంఘటనలు ఎన్నో?!. ఒకానొక సందర్భాలలో బాధితుల ప్రాణాలను అనంత వాయువులో కలిపేసిన ఆసుపత్రి యజమాన్యాలు, డాక్టర్లు బాధితులకు ఎంతో కొంత ముట్టజెప్పి తాము ఏం తప్పు చేయలేదని నీతిమంతులుగా చలామణి అవుతూ వారి దందాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. సాధారణ ఆస్పత్రి నుంచి కార్పొరేట్ ఆసుపత్రిల వారు వరకు వైద్యం పేరుతో దోపిడీకి పాల్పడుతూ ఇష్టానుసారంగా ఒక్కొక్క రోగానికి కొత్త పేర్లతో ఆసుపత్రులను తెరిచి జనాన్ని ముంచుతున్నారు. ఇదే కోవలో కొత్తపేట మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి ఘరానా దందాకు తెరతీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవిక ఆరోపణలతో బాధితులు ఆసుపత్రి యజమాన్యంతో తమకు అన్యాయం చేశారని నిలదీసినప్పటికీ బాధితులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారి కావడంతో వారికి దిక్కే లేకుండా పోయింది. ప్రైవేట్ ఆసుపత్రి యజమాన్యాలు ఓ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా దోపిడి చేస్తున్నారనడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణగా చెప్పవచ్చునని బాధితులకు అండగా నిలిచిన బహుజన సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.




కొత్తపేట మెట్రో స్టేషన్ సమీపంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్నటువంటి జెన్ సిస్ సంతాన సాఫల్య కేంద్రంలో జరిగిన ఓ దారుణ సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పిల్లలు లేని దంపతులను టార్గెట్ చేస్తూ ఐ వి ఎఫ్ పద్ధతిలో సంతాన భాగ్యం కలిగిస్తామని, లక్షల్లో వసూళ్లకు పాల్పడి చివరికి బాధితురాలికి సంతాన భాగ్యం కలగకపోగా, ఆ మహిళకు మాతృమూర్తి అనే పదాన్ని దూరం చేసే విధంగా జెన్ సిస్ సంతాన సాఫల్య కేంద్రం వైద్య బృందం తమకు తీవ్ర అన్యాయం చేశారని బాధితులు ఆందోళనకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధిత మహిళ కుటుంబ సభ్యులు, బహుజన సంఘాల నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం బోటిమీది తండా గ్రామానికి చెందిన నేనావత్ గీత (32), నేనావత్ జయపాల్ నాయక్ (41) భార్యాభర్తలు. వీరికి సంతానం లేకపోవడంతో భార్యాభర్తలు ఇద్దరు గత సంవత్సరం 2025 మే నెల నుండి కొత్తపేట మెట్రో స్టేషన్ సమీపంలోని జెన్ సిస్ సంతాన సాఫల్య కేంద్రం ప్రముఖ వైద్యురాలు ఆర్ నర్మదా వేణుగోపాల్ వైద్యురాలు పర్యవేక్షణలో వైద్యం చేయించుకుంటున్నామని బాధితురాలు గీత కుటుంబ సభ్యులు వెల్లడించారు. గత ఎనిమిది నెలలుగా సాఫల్య కేంద్రంలో వైద్యం చేయించుకున్నప్పటికీ అన్ని పరీక్షలు నిర్వహించిన డాక్టర్ నర్మదా శిశువు బాగానే పెరుగుతుందని, ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని తెలిపిందని వారు వాపోయారు. ఈ క్రమంలో బాధితురాలు గీత అనారోగ్య సమస్యలు తలెత్తడంతో మరోచోట వైద్య పరీక్షలు నిర్వహించగా గర్భంలో ఉన్న శిశువు మృతి చెందిందని, వెంటనే ఆపరేషన్ చేయించుకోపోతే తల్లి ప్రాణాలకు ప్రమాదం ఉందని తెలియడంతో బాధితులు తీవ్ర ఆందోళన గురయ్యామని వారు వెల్లడించారు. ఇతర వైద్యుల సూచన మేరకు తల్లి ప్రాణాలను కాపాడుకోవాలని లక్ష్యంతోనే అబార్షన్ చేయించాల్సి వచ్చిందని వారు వెల్లడించారు. తమకు జరిగిన అన్యాయంపై బాధితురాలు గీతకు చికిత్స అందించినటువంటి జెన్ సిస్ సంతాన సాఫల్య కేంద్రంలో ఈ విషయమై బాధితులు డాక్టర్ నర్మదాను సంప్రదించగా ఇస్లానుసారంగా బెదిరింపులకు పాల్పడిందని వారు ఆరోపించారు. ఈ క్రమంలో బాధితురాలు బంధువుల కుటుంబ సభ్యులు, బహుజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆసుపత్రి ఆవరణకు చేరుకొని తమకు న్యాయం చేయాలంటూ బాధితులతో కలిసి ఆందోళన నిర్వహించారు. తమకు అన్యాయం జరిగిన తీరును వారు విలేకరుల ముందు గోడు వెళ్ళబోసుకొని, వైద్యం పేరుతో లక్షల రూపాయలను దోపిడీ చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న చైతన్యపురి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్మదా మీ దిక్కున చోట చెప్పుకో అంటూ బాధితులను బెదిరించిందని, ఆస్పత్రిలో ఓ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకొని తమపై దాడికి ప్రయత్నించారని బహుజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని కోరిన తమపై కూడా డాక్టర్ నర్మదా, ఆసుపత్రిలో ఉన్న ప్రైవేటు సైన్యం బెదిరింపు ధోరణితో వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సంఘటనా స్థలంలోనే ఉన్న చైతన్యపురి పోలీసులు ఇరు వర్గాలను సందాయించడంతో పరిస్థితి అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం బాధితులు చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని, బాధితురాలికి న్యాయం చేయకపోతే బుధవారం ఉదయం తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సంఘటనపై వివరణ కోరేందుకు ఆసుపత్రిలో సంప్రదించగా డాక్టర్ అందుబాటులో లేరని సిబ్బంది చెప్పడం గమనార్హం.

## గొర్రెల పెంపకం దారుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి




**వలిగొండ, ఆగస్టు 11 (నినాదం):** ఈ నెల 22,23,24 తేదీలలో నిర్వహించనున్న గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహా అన్నారు. మంగళవారం మండలంలోని గోకారం గ్రామంలో మహాసభ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించడానికి ఈనెల 22,23,24 తేదీలలో మేడ్చల్ జిల్లా చెంగిచర్లలో నిర్వహించనున్న గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర మహాసభకు ఈ ప్రాంతం నుండి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవశీతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారి వెంకటేష్, నారి రామస్వామి, నారి మల్లేష్, బీరప్ప, నర్సింహ, కడగంచి శివయ్య, కొమ్ము బోగులు, యాదయ్య, కుమార్, రావుల ఈశ్వరయ్య, కందరపు నర్సింహ, నారి జంగయ్య, కొమ్ము నరేష్, రావుల కిష్టయ్య, నారి మల్లేష్, శ్రీకాంత్, కొండే యాదయ్య, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన పార్కు స్థలాలను తక్షణమే పరిరక్షించాలి!

**లేనియెడల మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**సీపీఐ ఎల్బీనగర్ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి డిమాండ్**



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 11,(నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో హయత్‌నగర్ మండల సమితి పరిధిలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్, శివారు ప్రాంతాలైన శ్రీరామ్ నగర్, ఆదర్శ్ నగర్, సూర్య నగర్ తదితర కాలనీల్లో కబ్జాకు గురైన స్థలాలను నాయకులు సందర్శించారు. సర్వే నెంబర్ 97 (బాగ్ హయత్‌నగర్)లో రెండు దఫాలుగా వేసిన లేఅవుట్లలో పార్కు, స్కూల్, దేవాలయాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం అవుతున్న తీరును లెక్చరర్స్ కాలనీ డివిజన్ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి, హయత్‌నగర్ మండల నిర్మాణ బాధ్యులు సామిడి శేఖర్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శివారు కాలనీల్లో పార్కు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వారు చూసీ చూడనట్లు వ్యవహరించడం అత్యంత దారుణమని విమర్శించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదాన్ని అందించే పార్కుల ప్రాముఖ్యతను అధికారులు విస్మరించడం శోచనీయం అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి కబ్జాకు గురైన స్థలాలకు బౌండరీలు ఏర్పాటు చేసి, కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఆట స్థలాలను, పార్కులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సీపీఐ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులకు శివారు ప్రాంతాలు ఓటు బ్యాంకుగా కనిపిస్తున్నాయని, తీరా అభివృద్ధి విషయానికి వచ్చేసరికి ఇళ్లు తక్కువగా ఉన్నాయనే సాకు చూపుతూ మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఈ శివారు కాలనీలను సందర్శించి డ్రైనేజీతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కే. సుజాత, పార్టీ నాయకులు రాములు గౌడ్, చెంది రాము, గోల్కొండ నాగరాజు, సామెల్, రాపాక సౌజన్య, రమేష్, రామకృష్ణ మరియు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి



**వలిగొండ, ఆగస్టు 11 (నినాదం):** ఈనెల 13న మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తో పాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, నవంబర్ 18 నుండి 22 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జాతీయ నాయకులు ఎస్ వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్ లు పాల్గొననున్నారని, ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా మండల కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రజాసంఘాల జిల్లా, మండల కమిటీ సభ్యులు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, దయ్యాల మల్లేశం, పల్లె సత్యం, పరకాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై అపోహలు వీడాలి

**హెచ్ఐవీతో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపొద్దు**






**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం ):** మండల పరిధిలో ని కళ్యాణపురం గ్రామంలో టీజీ సాక్స్ ఆదేశాల మేరకు గ్రామీణ భాగస్వామ్య అంచనా పద్ధతిలో గ్రామంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పరిస్థితులపై అవసరాల అంచనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో హెచ్ఐవీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఉన్న అవగాహన స్థాయి, అవసరాలను గుర్తించేందుకు సిట్యుయేషనల్ నీడ్స్ అసెస్మెంట్ నిర్వహించారు. అనంతరం హెచ్ఐవీ నివారణ, ప్రజల్లో అవగాహన పెంపుపై అడ్వకసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ రాణి మాట్లాడుతూ.. హెచ్ఐవీపై ఉన్న అపోహలు, అనవసర భయాలను వీడాలని సూచించారు. హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన వాస్తవాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని, వారిని సామాజికంగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాణి, సర్పంచ్ లకావత్ రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్య, ఆశా కార్యకర్త మరియమ్మ, అంగన్వాడీ టీచర్ బేబీ, వీఓ సభ్యులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# అంతరాయం లేని గ్యాస్ సరఫరాకు ఈ-కేవైసీ తప్పనిసరి

**ఈ-కేవైసీ ఇంకా మూడు రోజులు మాత్రమే...**

**ఈ నెల 15 న ఆఖరి గడువు**



**దమ్మపేట, ఆగష్టు 11(నినాదం):** అశ్వారావుపేట శ్రీ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు భారత్ గ్యాస్ కనెక్షన్ కలిగి ఈ కేవైసీ పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ఈ నెల 15వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించారు. ఇప్పటి వరకు ఈకేవైసీ చేయించని వినియోగదారులు అందరూ వెంటనే గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చి ఈ-కేవైసీ చేయించుకోవాలని కోరారు. నిర్దేశిత సమయం లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కనెక్షన్ బ్లాక్ చేసే అవకాశాలు ఉన్నాయని, తద్వారా సిలిండర్ సరఫరా నిలిపివేయవచ్చని ఏజెన్సీ యాజమాన్యం తెలిపారు. అలాగే భవిష్యత్తులో బుకింగ్ డెలివరీ సేవలు పొందటం లో ఇబ్బందులు ఎదురుకావచ్చని తెలియజేశారు. కావున ఎలాంటి సిలిండర్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండాలంటే వినియోగదారులు సకాలంలో స్పందించి, ఈకేవైసీ పూర్తి చేసుకొని సిబ్బందికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

**సబ్సిడీ పొందాలంటే కేవైసీ తప్పనిసరి**

ప్రభుత్వం నుండి వచ్చే గ్యాస్ సబ్సిడీని నిరంతరాయంగా పొందాలంటే ఈ-కేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అని యాజమాన్యం స్పష్టం చేసింది. లేనియెడల సబ్సిడీ నిలిచిపోయి మార్కెట్ ధరలకే సిలిండర్లను కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. వినియోగదారులు తమ ఆధార్ కార్డ్, గ్యాస్ పాస్‌బుక్‌తో నేరుగా సంస్థ కార్యాలయానికి (ఏజెన్సీకి) వచ్చి వేలిముద్రల (బయోమెట్రిక్) ద్వారా ఈ కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. లేదా డెలివరీ బాయ్స్ ని సంప్రదించి మీ ఇంటి వద్దనే కేవైసీ పూర్తి చేసుకోగలరు. ఒకవేళ ఏజెన్సీకి రాలేని వారు ఇంటి నుంచే తమ మొబైల్ ఫోన్ ద్వారా ఉచితంగా ఈ-కేవైసీని పూర్తి చేసుకునే సదుపాయం కూడా కలదు. దీనికోసం గూగుల్ ప్లే స్టోర్ నుండి హలో బిపిసిఎల్ మరియు ఆధార్ ఫేస్ ఆర్డి అనే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం గ్యాస్ కనెక్షన్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌తో 'హలో బిపిసిఎల్' యాప్‌లో లాగిన్ అయి, భారత్ గ్యాస్ ఆప్షన్‌ను ఎంచుకుని కంప్లీట్ ఈ-కేవైసీ పై క్లిక్ చేయాలి. అక్కడ ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, మొబైల్‌కు వచ్చే ఓటిపి ని నమోదు చేసిన తర్వాత, యాప్ ద్వారా వినియోగదారుడి ముఖాన్ని స్కాన్ చేసి వెరిఫై చేయడంతో కేవైసీ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.

## సీసీ రోడ్డు వేశారు.. క్యూరింగ్ చేయడం మరిచారు!

**నాణ్యతపై అనుమానాలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

**తిరుమలాయపాలెం, ఆగస్టు 11 (నినాదం):** మండలంలోని పడమటితండా గ్రామపంచాయతీలో ఊరు చివర ఏటికి పోయే రోడ్డు ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డుకు క్యూరింగ్ చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం నిబంధనల ప్రకారం క్యూరింగ్ చేయాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ ఆ విషయాన్ని పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో క్యూరింగ్ కీలకమైన ప్రక్రియ. సిమెంట్ కాంక్రీట్‌కు తగిన తేమ అందిస్తూ క్యూరింగ్ చేయడం ద్వారా రోడ్డు బలంగా, ఎక్కువకాలం మన్నికగా ఉంటుంది. అయితే రోడ్డు వేసిన తర్వాత క్యూరింగ్ చేయకపోవడంతో కాంక్రీట్ నాణ్యత, రోడ్డు మన్నికపై ప్రజలు అనుమానాలు వ్యక్తపరుస్తూతున్నారు. ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు రోడ్డును పరిశీలించి, నిబంధనల ప్రకారం క్యూరింగ్ చేపట్టడంతో పాటు పనుల నాణ్యతను తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఆర్టీసి డ్రైవర్ నిర్లక్ష్యం : విధి నిర్వహణలో ఉన్న మేఖానిక్ మృతి





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం) :** విధి నిర్వహణలో ఆర్టీసీ బస్సు బ్రేకులు సరిచేస్తున్న మెకానిక్ ప్రమాదవశాత్తు బస్సు కిందపడి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఈ సంఘటన జరగడంతో సమాచారం అందుకున్న జీడిమెట్ల, సూరారం పోలీస్ స్టేషన్ల కు చెందిన పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను ఆరాతీసి మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ ఆస్పత్రికి తరలించారు. డిపోలో సహచర ఆర్టీసీ ఉద్యోగులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపోలో మొదటి షిఫ్ట్ లో మెకానిక్ ఎం. సంతోష్(39) విధుల్లో చేరారు. గ్యారేజి పిట్ లో డ్రైవర్ కోరికమేరకు మేఖానిక్ సంతోష్ బ్రేక్ సెట్టింగ్ చేసి బైటకు వస్తుండగా డ్రైవర్ నిర్లక్షణంగా వ్యవహరించి బస్సును ముందుకు నడపడంవల్ల మేఖానిక్ సంతోష్ అక్కడికక్కడే బస్సుక్రిందపడి మృతిచెందాడు. మృతుడు సంతోష్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ గ్రామానికి చెందిన వాడుగా అతనికి భార్య ధనశ్రీ, ఇద్దరు కుమార్తెలు స్ఫూర్తి, సాత్వికలు ( చిన్నపిల్లలు) ఉన్నట్లు తెలిసింది. జీడిమెట్ల డిపోలో జరిగిన సంఘటనను తెలుసుకున్న సికింద్రాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుచరిత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) లక్ష్మీధర్మ, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెయింటెనెన్స్ ) సురేష్ చౌహాన్లు డిపోకు చేరుకొని సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. మెకానిక్ సంతోష్ తమకళ్ళ ముందే మృతి చెందడంతో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సంతోష్ మృతి చెందాడని కార్మికులు, కార్మిక నేతలు, కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మృతుడు సంతోష్ కుటుంబానికి ఆర్టీసీ ద్వారా పూర్తి న్యాయం చేస్తామని మృతుని భార్య ధనశ్రికి ఉద్యోగం ఇవ్వడంతో పాటు, యూనియన్ బ్యాంక్ ద్వారా లభించే ఇన్సూరెన్స్ సహాయంతో పాటు ఆర్టీసీ సంస్థ అందించే నష్టపరిహారం త్వరలోనే అందించేలా చర్యలు తీసుకుంటామని, అందుకు కావలసిన నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని రీజనల్ మేనేజర్ సుచరిత, ఈడి శ్రీధర్లు పేర్కొన్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. మృతులు సంతోష్ దహన సంస్కారాల నిమిత్తం ఆర్టీసీ సంస్థ అందించే 30 వేల నగదు తో పాటు డిపో మేనేజర్ ఆంజనేయులు (సొంత డబ్బులు) మరో 30వేలు కలిపి మొత్తం 60వేలను మృతుని కుటుంబ సభ్యులకి అందజేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం దహన సంస్కారాలు పూర్తిచేసే వరకు మృతుని స్వగ్రామంలోనే ఉండి సహకారం అందించినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

12 ఆగస్టు 2026


## సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(నినాదం):** మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి నిధులనుంచి మంజూరైన 25 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులను సర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పార్టీలకతీతంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్నికాలనిలో రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా జరిగేటట్ల కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు అందేటట్లు కృషి చేస్తా అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ నర్సింగ్ రావు గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు నేనావత్ పార్వతి,నేనావత్ సునీత, నీలమ్మ, పాలత్యా లక్ష్మిన్, జాటోత్ రమేష్ నాయక్,హీరానాయక్, మందుల మాధవి,జాటోత్ హతీరామ్,మాజీ ఉప్ సర్పంచ్ శేఖర్ రాజు పాలకూర లక్ష్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వాని మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





**సనత్‌నగర్, ఆగస్టు 11(నినాదం):** సనత్ నగర్ డివిజన్ జక్ కాలనీ వాసులు బి. ఆర్. ఎస్ సీనియర్ నాయకులు పూర్వాని మల్లారెడ్డి జన్మదిన వేడుకలు జేక్ కాలనీ పార్కులో అతిథులు ఆత్మీయులు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి, ముందుగా సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలన్ బాల్ రెడ్డి మల్లారెడ్డికి శాలువాలతో ఘనంగా సత్కరించి పూలదండని వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నా చిరకాల మిత్రుడు పూర్వాని మల్లారెడ్డి సనత్ నగర్ డివిజన్లో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని విఆర్ఎస్ పార్టీలో మంచి పేరున్న వ్యక్తిని కాలనీలో అందరికీ మంచి సహాయ సహకారాలు అందించే మనిషిని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు, నా పుట్టినరోజు వేడుకలకు వచ్చిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పూర్వాని మల్లారెడ్డి ఈ వేడుకలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, కొలను భూపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, దాడి ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్తా, అలాగే జేక్ కాలనీ వాసులు సిహెచ్. అనంతరెడ్డి, గంగిరెడ్డి, సచ్చితానంద రెడ్డి, ఆర్. మనోహర్, డాక్టర్. రామ్మోహన్ రెడ్డి , డాక్టర్. వై. వై. రెడ్డి, కె. ఆర్. ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయండి



**ఆమనగల్లు, ఆగస్టు 11(నినాదం):** చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాఘవేందర్రెడ్డిని చేనేత కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత మగ్గాలకు ట్యాగ్ వేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పహచాన్ గుర్తింపు కార్డులు కూడా మంజూరయ్యాయని కార్మికులు తెలిపారు. అర్హత ఉన్న తమకు అధికారులతో విచారణ జరిపించి పింఛన్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, వెంకటేష్, యాదయ్య, బుచ్చయ్య, చక్రపాణి తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## చేయూత సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మున్సిపల్ కమిషనర్



**ఆమనగల్లు, ఆగస్టు 11 (నినాదం):** సమాజంలోని అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'చేయూత సోషల్ సెక్యూరిటీ పెన్షన్ పథకం' ఫేజ్–1 కింద ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో నూతన పెన్షన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత మరియు చేనేత కార్మికులు, ఫైలేరియా అలాగే తీవ్ర రక్త రుగ్మత బాధితులు ఈ పథకానికి అర్హులు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# విడతల వారీగా సమస్యలపై పోరాటాలు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(నినాదం ):** మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోనీ కామ్రేడ్ పాషా,నరహరి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా,వైద్యం పై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో , ప్రభుత్వ వైద్య శాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ గణనీయమైన మార్పులు తీసుక రావాలని అన్నారు. ఈ నెల 15 న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అది మంచి పరిణామమే కానీ రేషన్ దుకాణాల్లో బియ్యం తో పాటు పాటు 14 రకాల నిత్యవసర సరుకులు కూడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే సందర్భంగా ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇల్లు ఇవ్వాలని,కనీసం ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాల తో పార్టీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం లోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామనీ హామీ ఇవ్వడం జరింగింది. కానీ ఉద్యోగాలు వేయడం లో విఫలం కావడం జరిగిందని అన్నారు. కేంద్ర బి. జే. పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచిందనీ అన్నారు. యువతకు రుణాలు ఇవ్వడం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం కావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా సి. పి. ఐ. ఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ,31 న మండల ,పట్టణ కేంద్రాల్లో ధర్నాలు , రాస్తారోకో లు నిర్వహిస్తామని అన్నారు. ఈ నెల 10 న జరిగిన దేశ వ్యాప్తంగా జరిగిన జైల్ భరో కార్యక్రమంలో లక్షలాది మంది కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేసారని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రామిక వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ,స్వామినాథన్ కమిషన్ ను అమలు చేయాలని కోరారు. లేనిచో ప్రజాగ్రహానికి కేంద్ర ,బి. జే.పి ప్రభుత్వం పతనం కాక తప్పదని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్,ఎం. చంద్రమోహన్, డి. జగదీష్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్. రాజు, సి. శోభన్, అలంపల్లి నర్సింహా, రావుల జంగయ్య, సి. హెచ్. బుగ్గరాములు, సి. హెచ్. జంగయ్య, డి. కిషన్, గోరెంకల నర్సింహా, జాజాల రుద్ర కుమార్, కె. నర్సిరెడ్డి, పి. జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద నిరుద్యోగ అభ్యర్థులకు సువర్ణ అవకాశం

- అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్..
- వసతి, భోజనం సైతం ఉచితం



**దుబ్బాక, ఆగస్టు 11 (నినాదం):** పేదరికం కారణంగా పోటీ పరీక్షలకు దూరమవుతున్న గ్రామీణ ప్రాంతాల నిరుపేద నిరుద్యోగ యువతకు అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సువర్ణ అవకాశం కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సుమారు రూ. లక్ష విలువైన కోచింగ్‌ను ఉచితంగా అందించడంతో పాటు వసతి, భోజన సౌకర్యాలను కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పెద్ద పట్టణాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఫౌండేషన్ నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించనున్నట్లు చెప్పారు. పరీక్షతేదీ: 16 ఆగస్టు 2026అర్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు కోర్సు వ్యవధి: సెప్టెంబర్ 5 నుంచి ప్రధాన పరీక్ష పూర్తయ్యే వరకు శిక్షణ కేంద్రం: వట్టెం, నాగర్‌కర్నూల్ జిల్లా,ాజఖీ క్యాంపస్ప రీక్షా కేంద్రాలు: దుబ్బాక -- వాగ్దేవి జూనియర్ కళాశాల రామాయంపేట -- స్నేహ జూనియర్ కళాశాల ఈ పరీక్ష ద్వారా ఎంపికయ్యే మొత్తం 300 మంది అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ హాస్టల్ సౌకర్యం కల్పించనున్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ తరగతులను ఉచితంగా అందించడంతో పాటు ప్రతి వారం మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మాక్ టెస్టుల్లో 1/4 నెగెటివ్ మార్కింగ్ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, సందేహాల నివృత్తి కోసం 7416661182 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి పేదరికం కారణంగా పోటీ పరీక్షలకు దూరమవుతున్న గ్రామీణ నిరుద్యోగ యువతకు చేయూత అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ సహకారంతో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తౌడ సత్యనారాయణ, అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలిపారు. పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రధాన పరీక్షలు పూర్తయ్యే వరకు ఉచిత వసతితో కూడిన కోచింగ్ అందిస్తామని చెప్పారు. అర్హత ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పరీక్షకు హాజరుకావాలని కోరారు.

## గద్ద దేవమ్మ మృతికి సంతాపం, ఆర్థిక సహాయం అందజేత



**ఆమనగల్లు, ఆగస్టు 11(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీకి చెందిన గద్ద దేవమ్మ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాద్ టెలివిజన్ డైరెక్టర్ వస్పుల జంగయ్య ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ప్రసూతి సమయంలో వైద్యం అందక ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి దేవమ్మ స్వయంగా ముందుండి సేవలు అందించారని కొనియాడారు. ఆమె సేవలు మరువలేనివని పేర్కొంటూ బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**తొగుట ఆగస్టు 11( నినాదం ):** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన్నూాజూ డైరెక్టర్ లింగాల నర్సవ్వ నిన్న మృతి చెందడంతో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సవ్వ కుటుంబ సభ్యులను కలిసి ఆమె మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నర్సవ్వ మృతి కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు, మాజీ అధ్యక్షులు ఆక్కం స్వామి, నాయకులు పాగాల కొండల్ రెడ్డి, దేవునూరి పోచయ్య,బండారు రమేష్ గౌడ్ బైతి స్వామి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగల సాయి, చిక్కుడు ఉపలయ్య,చెరుకు మధుసూదన్ రెడ్డి, భర్రెశికల స్వామి,లింగాల కృష్ణ,మహేష్,వేంకట్,చిక్కుడు కర్ణాకర్ పాల్గొన్నారు

## తిమ్మాపూర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆపాలి

విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలి: గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్





**దుబ్బాక ఆగస్టు 11 (నినాదం):** తిమ్మాపూర్ గ్రామ బస్ స్టేజీ వద్ద పాఠశాల, కళాశాల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులను తప్పనిసరిగా ఆపేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్, దుబ్బాక మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సిద్ధిపేట, దుబ్బాక ఆర్టీసీ డిపో మేనేజర్లకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మెదక్--సిద్ధిపేట ప్రధాన రహదారిపై ఉన్న తిమ్మాపూర్ బస్ స్టేజీ వద్ద గత కొన్ని రోజులుగా కొన్ని ఆర్టీసీ బస్సులు సక్రమంగా ఆగకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తిమ్మాపూర్ నుంచి సిద్ధిపేట, దుబ్బాక పట్టణాలకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సులు ఆపకపోవడంతో సమయానికి విద్యాసంస్థలకు చేరుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చి, బస్సులు స్టేజీ వద్ద ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారని సర్పంచ్ తెలిపారు. తిమ్మాపూర్ బస్ స్టేజీ ఒక్క గ్రామానికే పరిమితం కాదని, సమీపంలోని పద్మనాభునిపల్లి, కొండాపురం, పెద్దగుండవెల్లి, వరదరాజుపల్లి, అప్పనపల్లి, గోవర్ధనగిరి తదితర గ్రామాల ప్రజలకు కూడా ఇదే ప్రధాన బస్ స్టేజీ అని వివరించారు. పెద్దగుండవెల్లి గ్రామ ప్రజలు సైతం ఆటోల ద్వారా తిమ్మాపూర్‌కు చేరుకుని ఇక్కడి నుంచి సిద్ధిపేటకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తారని తెలిపారు. అదేవిధంగా ఉపాధి కోసం ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు ఉదయం తిమ్మాపూర్ బస్ స్టేజీ నుంచి సిద్ధిపేటకు వెళ్లి, సాయంత్రం తిరిగి వస్తుంటారని చెప్పారు. తిమ్మాపూర్ స్టేజీ నుంచి ఆర్టీసీకి గణనీయమైన ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అవగాహన కార్యక్రమం

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో

ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాల్లు

మన భవిష్యత్తు కోసం... ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం



**ఆమనగల్లు, ఆగస్టు 11(నినాదం):** తలకొండపల్లిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల చేత ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు .మన భవిష్యత్తు కోసం... ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం! అనే నినాదంతో ముందుకు సాగుదాం అని పి ఆర్ ఓ లయన్ పాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, రాధిక, కుమార్, స్కూల్ హెడ్ ధృతిక, గ్రీన్ హౌస్ కెప్టెన్ వర్షిణితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్



**ఆమనగల్లు,ఆగస్టు 11(నినాదం):** లేటెస్ట్ యాప్ సహాయంతో చోరీకి గురైన సెల్ఫోన్లను పట్టుకున్నామని ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి చెప్పారు. తలకొండపల్లి మండలంలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామన్నారు. దింతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పది పోగొట్టుకున్న సెల్ ఫోన్లను మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి, ఎస్సై కె. శేఖర్ ల చేతుల మీదుగా బాధితులకు ఫోన్లు అప్పగించబడ్డాయి. తమ ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజల్లో పోలీసుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపోదించడమే తమ లక్ష్యమని ఇన్స్పెక్టర్ జానకి రామ్ అన్నారు .నూతన టెక్నాలజీతో ప్రతిభ కనబర్చిన క్రైమ్ కానిస్టేబుల్ జాషువా ఈ ఫోన్లను రికవరీ చేశారు. ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ జాషువాను అభినందించారు.

## న్యాయవాదులకు ఉత్సాహంగా క్రీడా పోటీలు



**ఆమనగల్లు, ఆగస్టు 11(నినాదం):** ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యాయవాదులకు క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి కలిసిమెలిసి ఆడాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండే కార్ యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదుల కోసం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నామని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, జానకి రాములు,జమీల్,ఆమనగల్లు జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, సంయుక్త కార్యదర్శి మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి మల్లేష్. గ్రంథాలయ సెక్రటరీ గణేష్ గౌడ్. క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్ , కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, సర్దార్ నాయక్, సీనియర్ న్యాయవాదులు జగన్ గౌడ్, కొప్పు కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు,బీక్య నాయక్, రమేష్, శివ,శ్రీనివాస్, ప్రభు నాయక్, శ్రీశైలం, రామ చంద్రయ్య, లక్ష్మణ్, శివశంకర్, మహేశ్వర్, అజయ్ కుమార్, నరేందర్, శిరీష, శైలజ, మమత తదితరులు ఉన్నారు.

## రేవల్లి మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రేవల్లి ఆగస్టు 11 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని సర్పంచ్ టప్పు రాజయ్య నివాసం వద్ద రేవల్లి మండల సర్పంచుల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ సుల్తాన్ అలీ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాడల పర్వతాలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా టప్పు రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా సభావత్ శ్రీను, కోశాధికారిగా జి.పావని ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా లోడే అంజలమ్మ శ్రీశైలం, పాంపురం రేణుక బాలనాగయ్య, బి.రాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మిద్దె స్వామితో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## అమరచింతలో ప్రారంభమైన సీపీఐ (ఎం) రాజకీయ శిక్షణ తరగతులు



**అమరచింత, ఆగస్టు 11, (నినాదం):** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో సిపిఐ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులు నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి జీఎస్ గోపి తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో భారతదేశ రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై పోరాటాలు, కార్మిక--కర్షక ఉద్యమాల ప్రాధాన్యత, పార్టీ నిర్మాణం తదితర అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పిట్టల రవి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు రాజకీయంగా, సిద్ధాంతపరంగా మరింత చైతన్యవంతులై ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాడేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటేష్, ఆర్ ఎన్.రమేష్, ఎస్, అజయ్,టీ.రాఘవేంద్ర ఆత్మకూరు మండల కార్యదర్శి ా.రాజు,పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, బుచ్చన్న పార్టీ కౌన్సిలర్ మాధవిరాజేందర్, కోఆప్షన్ సభ్యులు షాజహాన్, శాఖ కార్యదర్శులు శ్రీను, చంటి, కర్ణ , పాండు, మోహన్, అంజి పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, ఆగస్టు 11(నినాదం):** సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినం సందర్భంగా ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని జె వి ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు తమ చేతుల మీదుగా విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పుస్తకాలు, ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్యాగులు, ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులకు పుస్తకాలు, కళాశాల యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.

**విద్యార్థులకు మట్టా దయానంద్ అవగాహన**

విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేకంగా అవగాహన నిర్వహించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు చదువుపై దృష్టి పెట్టాలని, మంచి నిర్ణయాలు తీసుకోవడంతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన ప్రేరణనిచ్చారు.

**ఆషా స్వచ్ఛంద సంస్థ సేవలను అభినందించిన కలెక్టర్ దివాకర్**

ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.12 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేపట్టడాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ప్రత్యేకంగా అభినందించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం ఎంతో గొప్ప విషయమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు డాక్టర్ మట్టా దయానంద్, కలెక్టర్ దివాకర్ అందించిన విలువైన సందేశాలు వారిలో స్ఫూర్తిని నింపాయి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పూర్తిగా ధ్వంసమైన రోడ్డును పునరుద్ధరిస్తాం

### -మాజీ కార్పొరేటర్ నామానా శేషుమారి



**సనత్ నగర్, ఆగస్టు 11 (నినాదం):** అమీర్పేట్ సత్యం ఏషియన్ మాల్ పక్క వీధిలో పూర్తిగా ధ్వంసమై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోడ్డును పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నామానా శేషుమారి త్వరలో పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకు న్న ఆమె, రహదారి అధ్వాన్న స్థితిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు వేసే ఏర్పాట్లు మరియు వీధి దీపాలు చేయిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, రహదారి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకుంటామని నామానా శేషుమారి అన్నారు.

# మోదీ పాలన తీరుపై ప్రజాయుద్ధం చేద్దాం

**-సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి**

**-సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ**



**హుస్నాబాద్ ఆగస్టు 11 (నినాదం):** బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ సిలిండర్ల ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతోందని, నరేంద్ర మోదీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మహ్మదాపూర్, నాగారం, జిల్లెల్లగడ్డ, మిర్జాపూర్, హుస్నాబాద్ పట్టణం, పందిల్ల, కుచనపల్లి, పోట్లపల్లి, దేవేంద్రనగర్ గ్రామాల్లో నిర్వహించిన సీపీఐ ప్రజా చైతన్య జాతా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాగీర్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మోదీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజా యుద్ధానికి సిద్ధం కావాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభను ఆగస్టు 13న హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్‌తో పాటు తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య, నాగారం కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మిర్జాపూర్ కార్యదర్శి గుడిపెల్లి రమేష్, పందిల్ల కార్యదర్శి పూదరి రఘుపతి, పోట్లపల్లి కార్యదర్శి మౌటం బాలయ్య, దేవేంద్రనగర్ కార్యదర్శి నీలం పాపిరెడ్డి, కుచనపల్లి కార్యదర్శి చెప్యాల సమ్మయ్య, సీపీఐ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పిట్టల సుధాకర్, దుద్దెడ రాజయ్య, పిట్టల బాలయ్య, పిట్టల స్వామి, మహిళా సమాఖ్య నాయకురాళ్లు పెద్ది నిర్మల, దొంతరవేణి రాజవ్వ, రాయిల్ల శోభ తదితరులు పాల్గొన్నారు. ప్రజా కళాకారులు బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్, పొన్నాల అశోక్ ఆలపించిన ప్రజా చైతన్య గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## హుస్నాబాద్‌లో 'సఫాయి అప్నా బీమారీ భగావో'



**హుస్నాబాద్, ఆగస్టు 11 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్‌పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి ఆధ్వర్యంలో 11వ వార్డులో 'సఫాయి అప్నా బీమారీ భగావో' (సాబీబీ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు సాబీబీ కార్యక్రమం లక్ష్యాలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇళ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని, పాత టైర్లు, కుండలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడంతో పాటు డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బురుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, గడిపే సంపత్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, శోభన్ బాబు, ప్రజాప్రతినిధులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్లు ప్రభాకర్, శ్రీకాంత్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ



**మల్హర్ ఆగస్ట్ 11 (నినాదం):** వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ మంగళవారం కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ అనంతరం వన మహోత్సవంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణను ఎస్పీ పరిశీలించారు. రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన వాహనాల వివరాలు, వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల కు. పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిష్పక్షికంగా, పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ తనిఖీలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవీపై అపోహలు వీడాలి




**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం ):** మండల పరిధిలో ని కళ్యాణపురం గ్రామంలో టీజీ సాక్స్ ఆదేశాల మేరకు గ్రామీణ భాగస్వామ్య అంచనా పద్ధతిలో గ్రామంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పరిస్థితులపై అవసరాల అంచనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో హెచ్ఐవీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఉన్న అవగాహన స్థాయి, అవసరాలను గుర్తించేందుకు సిట్యుయేషనల్ నీడ్స్ అసెస్‌మెంట్ నిర్వహించారు. అనంతరం హెచ్ఐవీ నివారణ, ప్రజల్లో అవగాహన పెంపుపై అడ్వకసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ రాణి మాట్లాడుతూ.. హెచ్ఐవీపై ఉన్న అపోహలు, అనవసర భయాలను వీడాలని సూచించారు. హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన వాస్తవాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని, వారిని సామాజికంగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాణి, సర్పంచ్ లకావత్ రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్య, ఆశా కార్యకర్త మరియమ్మ, అంగన్వాడీ టీచర్ బేబీ, వీఓ సభ్యులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

**'బద్లావ్ జరూరీ హై-మార్పు కావాలి' నినాదంతో మోటకొండూరుకు చేరిన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర**



**మోటకొండూరు, ఆగస్టు 11(నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన'ప్రజా చైతన్య యాత్ర' మంగళవారం మోటకొండూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఆలేరు నియోజకవర్గంలో 'బద్లావ్ జరూరీ హై-మార్పు కావాలి'అనే నినాదంతో ఆగస్టు 10,11 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ యాత్ర మండల ప్రాంతా పరిధిలోని ఆరెగూడెం,మోటకొండూరు,వర్టూరు,చందేపల్లి, చాడ, ముత్తిరెడ్డి గూడెం గ్రామాల్లో ప్రజలు,సీపీఐ నాయకులు,కార్యకర్తలు ఘన స్వా గతం పలికారు. ప్రజా నాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు, నినాదా లతో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి యా నాల దామోదర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తూ పేదలు, కార్మికులు,రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫల మైందని నాయకులు ఆరోపించారు. బడుగు,బలహీన వర్గాలు, కార్మికు లు, రైతుల పక్షాన నిలబడి నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వారు పేర్కొన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని,ప్రజా సమస్యలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బండి జంగమ, మోటకొండూరు మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం,యాదగిరిగుట్ట మండల కార్య దర్శి కల్లెపల్లి మహేందర్,మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటరెడ్డి,కార్యవర్గ సభ్యులు బొల్ల శ్రీను,బీరకాయల మల్లేష్,మంచాల రాధమ్మ,దర్శన్, రాంరెడ్డి,వెంకన్న,నాగచారి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, బీడీ కార్మికులకు పెన్షన్లకు అవకాశం కల్పించాలి

### -తహసీల్దార్ కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి



అమరచింత, ఆగస్టు 11, (నినాదం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత ద్వారా కొత్త పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా అవకాశం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం సంఘం నాయకులు తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం చేయూత ద్వారా వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, డయాలసిస్, తలసేమియా బాధితులకు మాత్రమే కొత్త పెన్షన్లకు అవకాశం ఇవ్వడం సరికాదన్నారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న వృద్ధులు, బీడీ కార్మికులను కూడా ఈ జాబితాలో చేర్చాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా వారు కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నా, ఇప్పుడు విడుదల చేసిన నోటిఫికేషన్ లో వారికి అవకాశంకల్పించకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వృద్ధులు, బీడీ కార్మికులకు చేయూత ద్వారా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కే. శంకర్, చిన్న విష్ణు, మోహన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ నిర్మాణానికి మంత్రి స్పందన

**–అతి త్వరలో మంజూరు చేయిస్తా: మంత్రి వాకిటి శ్రీహరి**

**అమరచింత, ఆగస్టు 11, (నినాదం):** ఆత్మకూరు పట్టణంలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు మంగళవారం మినిస్టర్ క్వార్టర్ లో మంగళవారం విజ్ఞప్తి చేశారు. వినతిని స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే సానుకూలంగా స్పందించారు. ప్రజల అవసరాల దృష్ట్యా అతి త్వరలో నూతన బస్టాండ్ నిర్మాణానికి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల చిరకాల కోరిక అయిన బస్టాండ్ నిర్మాణం త్వరలోనే కార్యరూపం దాలుస్తుందని, దీనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్షర మహేష్,కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీను, దామోదర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రేచింతలలో సిపిఐ ప్రచార జాత ప్రారంభం



**అమరచింత, ఆగస్టు 11, (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈనెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు చేపట్టిన ప్రచార జాతయాత్రలో భాగంగా మంగళవారం రేచింతల గ్రామంలో కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక సిపిఐ జెండా కట్ట వద్ద ఆత్మకూరు మండల పార్టీ కార్యదర్శి లక్ష్మీనారాయణ శెట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి టి. శ్రీహరి మాట్లాడుతూ దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తూ అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపించారు. అనేక మంది మేధావులు, సాంకేతిక నిపుణులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అమెరికా, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం పేపర్ బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని, మన దేశంలో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని ప్రధాన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ప్రజలను చైతన్యపరిచేందుకే ఈ జాతయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ ప్రచార జాతయాత్ర ఆత్మకూరు మండలంలోని వీరరాఘవపూర్, గుంటిపల్లి, తిప్పడం పల్లి, మేడపల్లి, తదితర గ్రామాల మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ సహాయ కార్యదర్శి మోష, రాబర్ట్, అమరచింత మండల పార్టీ సభ్యులు భాస్కర్, ఎండి కుతుబ్, రవీందర్, శ్యాంసుందర్, రఘు, సౌలు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## జాతీయ వచన కవితల పోటీలో ద్వితీయ స్థానం



**తొర్రూరు, నినాదం:** జూలై 26 కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నిర్వహించిన జాతీయ వచన కవితల పోటీలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన కవి దొనికెన కుమారస్వామి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ద్వితీయ స్థానం పొందాడు. ముస్లిం సాహిత్య వికాసం, జాతీయ వేదిక ఆధ్వర్యంలో జూన్ 26 కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా "కలహాల కంచె" అనే అంశంపై సోషల్ మీడియా వాట్సప్ వేదికగా నిర్వహించిన ద్వితీయ జాతీయ వచన కవితల పోటీ-2026 లో కవి, సామాజికవేత్త దొనికెన కుమారస్వామి ద్వితీయ స్థానం పొందినట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుల్ ఫామ్ ఖాదర్ భాషా, బాబు మస్తాన్ లు మంగళవారం నాడు వారు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు కవితల పోటీలో టాప్ 10 లో ప్రతిభను కనబరచిన వారికి ప్రశంసా పత్రాలను పంపించడం జరిగింది. ఆ జాబితాలో దొనికెన ద్వితీయ స్థానంలో ఉండడం గమనార్హం.మొహమ్మద్ అబ్దుల్ రషీద్ సాబ్ ముఖ్య న్యాయ నిర్ణేతగా, షేక్ పీర్ ఆయేషా, షేక్ రహీమ్ సాహెబ్ సమన్వయ కర్తలుగా వ్యవహరించిన ఈ కవితల పోటీలో దేశ విదేశాల్లోని దాదాపు అన్ని మతాలకు చెందిన ఉభయ రాష్ట్రాల వారు దాదాపు 650 మంది తెలుగు కవులు పాల్గొన్నారు.

## నెలలు గడిచినా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు

**- నెలలు గడిచినా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు**



**చిలుకూరు ఆగస్టు11 (నినాదం) :** రాష్ట్రంలోని ఎమ్మార్వో ఆఫీసుల్లో పనిచేస్తున్న స్వీపర్లు నెలలు గడిచినా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. తమ విధులను తాము సక్రమంగా నిర్వర్తిస్తున్నా 16 నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నారు. ఐదు వేళ్లు నోట్లోకి వెళ్లక ఆయా కార్మికుల కుటుంబసభ్యులు అర్థాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వ జీతాల విభాగం ఎస్టివో ఆఫీస్ కి జీతాలు చేసి పంపిన మాకు సంబంధం లేదని చెప్పుకోస్తున్నారు.సిసిఎల్ఏ కార్యాలయం నుంచి విరికి బడ్జెట్ కాపీ 25- 26, 26-27 ఫస్ట్ క్వార్టర్లు బడ్జెట్ కాపీ విడుదలైంది 19-5-26న సిసిఎల్ఏ నుండి జిల్లా కార్యాలయానికి 23 మండల ఎమ్మార్వో కార్యాలయ స్వీపర్లకు,3 ఆర్డీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్లకు నెలకు 8150/ రూపాయల చొప్పున మంజూరైన ఆ బిల్లులు పాస్ కావడం లేదు.వేతన బకాయిల కోసం ఇప్పటికే కొన్ని జిల్లా కేంద్రంలో కార్మికులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు, ఇట్టి కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాసరావు, సోమపంగు. పద్మదున్న. ప్రదీప్,సిద్దెల.నాగమణి,సైదాబి, లక్ష్మి,మధు,జి.ప్రమీలా,మంగ పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి,ఆగస్టు 11(నినాదం):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని గాజులరామారం, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆమెను ఆత్మీయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గాజుల రామారంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి మరింత విజయవంతంగా కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ సందర్భంగా గాజులరామారం, హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబానికి సర్పంచ్ పుల్యా నాయక్ ఆర్థిక భరోసా



**బిజినపల్లి మండలం ఆగస్టు 11 (నినాదం ):** బిజినపల్లి మండల మీట్యా తండా, ఇటీవల అకాల మరణం చెందిన మీట్యా తండా వాసి ఈ. శాంతి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఈ. పుల్యా నాయక్ పరామర్శించి ఆర్థికంగా అండగా నిలిచారు. కష్టకాలంలో కుటుంబా నికి అండగా ఉంటానని ఇచ్చిన మాట మేరకు మంగళవారం తన సొంత నిధుల నుంచి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్యా నాయక్ మాట్లాడుతూ.. శాంతి అకాల మరణం గ్రామానికి, ఆమె కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకుని ధైర్యంగా ముందుకు సాగేందుకు ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోయువకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల దాబా ఘటనపై సీపీ సీరియస్

- దాడిలో పాల్గొన్న పోలీసులపై చర్యలు తీసుకుంటామని హామీ
- ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి వెల్లడి..
- సీపీని , డిసిపి కలిసిన బాధితులు, రజక సంఘం నాయకులు



**చేవెళ్ళ, ఆగస్టు 11( నినాదం):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని దాబాలో జరిగిన దాడి ఘటనపై ఫ్యూచర్ సిటీ కమిషనర్, సీపీ తరుణ్ జోషి తీవ్రంగా స్పందించారు. ఘటనకు కారకులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారిని సస్పెండ్ చేస్తామని స్పష్టం చేసినట్లు బాధితులు తెలిపారు.దాడి ఘటనలో బాధితులు, రజక సంఘం నాయకులు సీపీ తరుణ్ జోషిని, డిసిపి యోగేష్ గౌతమ్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను పరిశీలించిన సీపీ, డిసిపిలు అందులో నమోదు చేసిన సెక్షన్లపై ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.మహిళను కూడా చూడకుండా దాడికి పాల్పడటం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని సీపీ పేర్కొన్నట్లు బాధితులు వెల్లడించారు. ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా సీపీ పరిశీలించినట్లు తెలిపారు.నిందితులను ఎందుకు పట్టుకోలేదనిఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా నిందితులను ఎందుకు అదుపులోకి తీసుకోలేదని సీపీ పోలీసు అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. దాడికి పాల్పడిన కానిస్టేబుళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు బాధితులు తెలిపారు.చేవెళ్ల పోలీసులు నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేశారని, ఘటన తీవ్రతకు అనుగుణంగా చట్టపరమైన చర్యలు తీసుకోలేదని బాధితులు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. దాడికి సంబంధించిన ఆధారాలు, ఫొటోలు, వీడియోలను కూడా ఆయనకు అందజేశారు.ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులైన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చినట్లు బాధితులు, రజక సంఘం నాయకులు తెలిపారు..దాబాలో జరిగిన దాడి ఘటనపై సీపీ నేరుగా స్పందించడం, బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో బాధితులు సంఘం నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు..

## జర్నలిస్టులపై ఒత్తిళ్లు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు



**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం):** జర్నలిస్టులపై ఒత్తిళ్లు, వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని దళిత సంఘం నాయకుడు గద్దల రామకృష్ణ అన్నారు. దళిత జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని కేసులు, వేధింపులకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని కోరారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని గద్దల రామకృష్ణ అన్నారు. వార్తలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన మార్గాల్లో వివరణ కోరవచ్చని తెలిపారు. అంతేకానీ జర్నలిస్టులను భయపెట్టేలా లేదా ఒత్తిడికి గురిచేసేలా వ్యవహరించడం తగదన్నారు.దళిత జర్నలిస్టులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగేలా చర్యలు ఉండకూడదని సూచించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా తమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. దళిత జర్నలిస్టులపై వేధింపులు కొనసాగితే వివిధ సంఘాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో స్పందిస్తామని హెచ్చరించారు.ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, వాస్తవాలను పరిశీలించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని దళిత సంఘం నాయకుడు గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు.

## అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన

### నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల శాంతియుత ర్యాలీ




**అశ్వాపురం, ఆగస్టు 11( నినాదం):** విలేకరులపై ఫిర్యాదులు చేస్తూ, వారికి రాజకీయ రంగు పులమడాన్ని నిరసిస్తూ అశ్వాపురం మండలానికి చెందిన విలేకరులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు మంగళవారం ఐక్యంగా నిరసన చేపట్టారు. జర్నలిస్టులపై కక్షసాధింపు ధోరణిని విడనాడాలని, సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నెల్లిపాక సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి ఇద్దరు విలేకరులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ నిరసన చేపట్టినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర విలేకరులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐతో మాట్లాడిన విషయాన్ని రాజకీయ కోణంలోకి లాగడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వృత్తికి రాజకీయ రంగు పులమడం, కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు నిరసనగా మంగళవారం గౌతమి నగర్ కాలనీ గేటు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించిన విలేకరులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. జర్నలిస్టులపై అనవసర ఫిర్యాదులు, వేధింపులకు పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం తహసీల్దార్ సూర్యప్రకాష్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మణుగూరులోని డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులపై వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, బర్ల జోషి, ఉపాధ్యక్షుడు రెడ్డి మహేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తోట అశోక్, నాగేశ్వరరావు, ఓం ప్రకాష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి సాయి సంపత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బెల్లంకొండ పుష్పగిరి, వెలమ రాజేందర్‌తో పాటు వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యానికి 'హెచ్‌పీవీ' రక్షణ కవచం

**-కేజీబీవీలో బాలికలకు టీకాలు**



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (నినాదం):** బాలికల ఆరోగ్యంపై చిన్ననాటి నుంచే శ్రద్ధ పెడితే భవిష్యత్తులో అనేక వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో కీలకమైన హెచ్‌పీవీ టీకాలను భీమదేవరపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో 14--15 సంవత్సరాల బాలికలకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో 14 మంది బాలికలకు హెచ్‌పీ వీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణాల్లో హెచ్‌పీవీ వైరస్ ఒకటని, ముందస్తుగా టీకా తీసుకోవడం ద్వారా వ్యాధి ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు హెచ్‌పీవీ టీకాపై అవగాహన పెంచుకుని, అర్హులైన బాలికలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డా. రుబీనా, డా. రహమాన్, నర్సింగ్ అధికారులు కవిత, శౌర్య, సూపర్‌వైజర్ మోహన్, ఏఎన్ఎంలు లక్ష్మి, స్వరూప, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## డిమాండ్లను అమలు చేయాలి

**– టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ**



**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 11 (నినాదం):** ప్రజా సంక్షేమ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టిఎమ్ఆర్పిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ మాట్లాడుతూ.. డప్పు కొట్టే మాదిగలకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయాలని, మాదిగ దండోరా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీల రిజర్వేషన్‌ను 15 నుంచి 20 శాతానికి పెంచాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని కోరారు. కార్యక్రమంలో టిఎమ్ఆర్పిఎస్ నాయకులు, మహిళా, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల తర్వాత ఒక్కటైన బాల్య స్నేహాలు

- రవి బాలనికేతన్ 1999-2000 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ
- 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు, 10 మందికి పైగా ఉపాధ్యాయుల హాజరు






**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 11 (నినాదం):** కొత్త గూడెంలోని రవి బాలనికేతన్ హైస్కూల్ 1999--2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్ ఆదివారం ఎల్‌డీ పల్లి చాతకొండ రోడ్డులోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. "రికనెక్ట్ । రికలెక్ట్ । రేజైయిస్ " సందేశంతో నిర్వహించిన ఈ సమ్మేళనం 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. వివిధ ప్రాంతాలు, నగరాలు, దేశాల్లో స్థిరపడిన 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు, 10 మందికి పైగా మాజీ ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఆత్మీయంగా పలకరించు కుంటూ పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు. చిన్ననాటి అల్లరి, ఆటలు, తరగతి గది అనుభవాలు, ఉపాధ్యాయుల బోధనలు తదితర మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ సందడి చేశారు.

**గురువులకు ఘన సన్మానం.....**

సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్ల తర్వాత తమ విద్యార్థులను జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడిన వ్యక్తులుగా, కుటుంబాలతో కలిసి చూడటం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు భావోద్వేగంతో పేర్కొన్నారు. గురు--శిష్య బంధాన్ని మరోసారి సజీవం చేసిన ఈ కార్యక్రమం ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు.

**కుటుంబాలతో కలిసి జ్ఞాపకాల సందడి**

పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు సైతం పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఆత్మీయంగా మారింది. పాత ఫొటోలు, పాఠశాల జ్ఞాపకాలను పంచుకుంటూ అందరూ ఆనందంగా గడిపారు. ప్రత్యేకంగా నిర్వహించిన గ్రూప్ ఫొటో సెషన్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ నిర్వాహకులు, పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సమ్మేళనాలు పాత విద్యాసంస్థలు, గురువులు, స్నేహితుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గణేష్ కుప్పాల, నిర్వాహక బృందం చేసిన కృషిని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. 25 ఏళ్ల దూరాన్ని చెరిపేస్తూ స్నేహం, జ్ఞాపకాలు, ఆనందంతో సాగిన ఈ సమ్మేళనం అందరి మదిలో చిరస్మరణీయంగా నిలిచింది.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఓటరు సవరణ జాబితా విజయవంతం : టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



**ఎల్బీనగర్, ఆగస్ట్ 11,(నినాదం):** భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఎన్యుమరేషన్, ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గంలో విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజే శారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచనలు, పార్టీ పిలుపు మేరకు గత 40 రోజులుగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు నమోదు సవరణల ప్రక్రియ అత్యంత కీలకమైనదన్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా గ్రామ గ్రామాన, వార్డు వార్డునా పర్యటించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఫారాలను సేకరించి సమర్పించడంలో మన కాంగ్రెస్ సైనికులు చూపిన చొరవ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, నిబద్ధతను చాటిచెప్పిందన్నారు. శ్రమించిన ప్రతి ఒక్కరికీ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున, వ్యక్తిగతంగా నా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పచ్చదనమే ప్రగతికి బాట.. పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట
### -పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటిన సర్పంచ్



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (నినాదం):** పచ్చదనం పెంపుతోపాటు గ్రామ పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు సమీపంలోని పల్లె ప్రకృతి వనంలో అనవసరమైన పిచ్చిమొక్కలను తొలగించి చింత, వేప, కానుగ, సీతాఫలం మొక్కలను నాటారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో అత్యవసరంగా అవసరమైన చోట సిబ్బందితో కలిసి స్వయంగా పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, కార్యదర్శి గుడికందుల మధు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కిరాణాషాపు నిర్వాహకుడు మృతి



**జవహర్ నగర్, ఆగస్టు 11:(నినాదం):** రోడ్డు ప్రమాదంలో కిరాణాషాపు నిర్వాహకుడు మృతి చెందాడు. ఈఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపినకథనం ప్రకారం... కీసర మండల పరిధి నాగారం లక్ష్మీనగర్ కాలనీలో షేక్ నాగూర్ షరీఫ్(56),భార్య షేక్ కరీమున్నీసా, కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. బాలాజీనగర్లో రాయల్కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగించేవాడు. ఈ నెల 10న దుకాణాన్ని ముగింపుకుని భార్యభర్తలు ఇద్దరు ఇంటికి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా... దమ్మాయిగూడ ప్రాంతంలో అతివేగంగా ఎదురుగా దూసుకువచ్చిన స్విఫ్ట్ కారు నాగూర్ షరీఫ్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో భార్యభర్తలు ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్థానికులు దగ్గరలోని ప్రైవేటు దవాఖానాకు తరలించారు. నాగూర్ షరీఫ్ అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. అతని భార్య కరీమున్నీసాకు తల, వీపు భాగంలో గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైనస్విఫ్ట్ కారు సందీప్తిగా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మలేరియా నివారణకు ఐఆర్ఎస్ స్ప్రేయింగ్
### -గట్టుమల్ల, గంగమ్మ కాలనీలో వైద్య సిబ్బంది విస్తృత చర్యలు



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 11 (నినాదం):** మలేరియా ప్రభావిత గ్రామాల్లో వ్యాధి నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భద్రాచలం ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ శ్రీధర్, రేగళ్ల వైద్యాధికారి డాక్టర్ బి. స్వప్న ఆదేశాల మేరకు రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గట్టు మల్ల, గంగమ్మ కాలనీల్లో బుధవారం ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఇళ్ల లోపలి గోడలపై నిబంధనల ప్రకారం ఆల్ఫా సైపర్‌మెత్రిన్ మందును స్ప్రే చేశారు. ఈ మందు దోమల నియంత్రణకు, తద్వారా మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు దోహదపడుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. మలేరియా నివారణ చర్యల్లో భాగంగా ప్రజలు ఆరోగ్య సిబ్బందికి పూర్తిగా సహకరించాలని అధికారులు సూచించారు. ఇళ్లలో స్ప్రేయింగ్ చేసేందుకు వచ్చే సిబ్బందికి సహకరించడంతో పాటు తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జ్వరం, చలి, వణుకు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచితంగా మలేరియా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాసరావు, ఆరోగ్య విస్తరణ అధికారి బి. దేవా, ఆరోగ్య పర్యవేక్షకులు రత్నకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ ఆశాశ్రీ, ఎంపీహెచ్‌ఏ (ఎఫ్) జె. పద్మ, ఎంపీహెచ్‌ఏ (ఎం) వీరభద్రం, ఆశా కార్యకర్త రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ కనకరాజు, ఎల్‌టీ శివప్రకాశ్‌తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్ పదవీకోసం ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బద్నామ్ చేయడం భావ్యమా బుడ్డా
### ఎల్బి నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 11,(నినాదం):** బుడ్డా సత్యనారాయణని చైర్మన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బద్నామ్ చేయడం భావ్యమా అని ఎల్ బి నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్ అన్నారు. మంగళవారం ఎల్ బి నగర్ సీఐ వినోద్ ని కలిసి గత కొంతకాలంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద సోషల్ మీడియాలో ఫేక్ ఏ ఐ ఆడియో వీడియోలు సృష్టించి జక్కిడి ప్రభాకర్ రెడ్డిని బ్లాక్ మెయిల్ చేస్తూ రాజకీయంగా అవమానపరుస్తూ పరువు తీస్తున్న హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ అతని అనుచరుల మీద చర్య తీసుకోవాలని ఏ.సి.పి కి వినతి పత్రం ఇచ్చినట్లు మన్సూరాబాద్ డివిజన్ సమావేశంలో శివ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతు గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా లో బుడ్డా సత్యనారా యణ జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద కల్పిత ఏ ఐ వీడియోలు , వాయిస్ రికార్డ్ చూసి కులం పేరుతో దూషించినాడు అని ఎస్ సి ,ఎస్ టి కేసులు నమోదు చేయాలి అని ధర్నాలు చేయడం ఎంత వరకు న్యాయం అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్ ప్రశ్నించారు. బుడ్డా సత్యనారాయణం మిములన్ని జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులను చేసింది నిజం కదా బుడ్డా గత 15 సవంత్సరాలుగా మీ రాజకీయ ఆర్థిక ఎదుగుదల లో జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాత్ర లేదని ప్రమాణం చేయగలవ అని శివ కుమార్ అన్నారు .నేడు ఏకలవ్య కార్పొరేషన్ చైర్మెన్ పదవి కోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీద మంది మాటలు విని కేసులు బుక్ చేయాలనీ కుల సంఘాలతో దర్నా చేయడం ఎంతవరకు న్యాయం ఒక్కసారి గుండేల మీద చేయివేసు కొని ఆలోచించుకో బుడ్డా సత్యనారాయణ అన్నారు. జక్కిడి ప్రభాకర్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంత కష్టపడ్డారో ఎల్ బి నగర్ ప్రజలందరికి తెలుసు ఈరోజు ని చైర్మెన్ పదవికోసం జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని బదనాం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమములో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నగేష్, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బొడిగె స్వామి గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, సంజు గౌడ్, జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది
### -గోరిటి, చేగుంట గ్రామాల్లో స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమంలో డాక్టర్ ప్రగతి కుమారి. డాక్టర్ ఎం.ఆర్ భాను శ్రీ




**బిజినపల్లి మండలం ఆగస్టు 11 నినాదం:** పాలెం, రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో పాలెం వ్యవసాయ కళాశాల నిర్వహించిన స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా గోరిటి, చేగుంట గ్రామాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రగతి కుమారి, డా. ఎం.ఆర్. భానుశ్రీ, సర్పంచ్ నాగమ్మ, కొండ వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామశేఖర్ రెడ్డి, ఇన్‌చార్జ్ డేవిడ్ స్టీఫెన్ పాల్గొన్నారు. గ్రామస్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని సూచించారు. అనంతరం విగ్రహాలు, ప్రజా ప్రదేశాలు, దేవాలయ పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలో వివిధ కూరగాయ మొక్కలు నాటి కూరగాయల తోటను ఏర్పాటు చేశారు. ఇంటి తోటల పెంపకం, తాజా కూరగాయల ప్రాధాన్యత, పోషకాహారం, అందుబాటులో ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## చేయూత పెన్షన్‌కు దరఖాస్తుల ఆహ్వానం
### -అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో



**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. ముత్యాల రావు తెలిపారు. ఆగస్టు 11వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా తమ సమీపంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో ముత్యాలరావు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని చేయూత పెన్షన్ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల వితరణ



**గుండాల, ఆగస్టు 11 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. గుండాల మండలంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో 1998--99 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల కోసం వాటర్ క్యాన్లను వితరణ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి ఎంతో కీలకమైనవని, వాటి అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, ఉపాధ్యాయులు శరత్ బాబు, ప్రమీల, వెన్నెల, శకుంతల, పూర్వ విద్యార్థులు అబ్దుల్ ఖైసర్, గుండెబోయిన లక్ష్మీనారాయణ, వాంకుడోతు జగన్, సనప శ్రీనివాసరావు, మొక్క శంకర్, మొక్క సంతోష్, తవిడిశెట్టి రాంబాబు, సోలం సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన చిలుక ఉపేందర్ రెడ్డి



**ఎల్బీనగర్, ఆగస్ట్ 11(నినాదం):** కొత్తపేట డివిజన్ పరిధిలోని భారత్ నగర్ లో శ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి కి కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు దేవాలయ అభివృద్ధికి సహకరిస్తూ రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రామచందర్, ఆకుల వెంకటేష్, మధుసూదన్, సత్యం, శ్రీనివాస్, బాలాజీ, మల్లేష్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రేంద్ర మోడీ పిలుపుమేరకు ఘర్ ఘర్ క తిరంగా

## సండ్రను విమర్శించే స్థాయి పిడమర్తి రవికి లేదు
### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి



**తల్లాడ, ఆగస్టు 11(నినాదం):** తల్లాడ మండల కేంద్రం లోని స్థానిక నారాయణ పురం గ్రామం లో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి ఇంటి వద్ద నుంచి మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను సోషల్ మీడియా లో ఇష్టం వచ్చినట్టు విమర్శించే ముందు ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, ప్రజలతో ఆయనకున్న అనుబంధం గురించి తెలుసుకోవాలని పిడమర్తి రవికి హితావు పలికారు. ఆయన రాజకీయ జీవితం ప్రజల ముందున్న తెరిచిన పుస్తకమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా చెప్పుకుంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి రెండుసార్లు అవకాశం పొందినప్పటికీ ఒక్కసారి కూడా ప్రజల మద్దతుతో గెలవలేకపోయిన పిడమర్తి రవి ప్రజాదరణ కలిగిన సండ్ర వెంకట వీరయ్యను విమర్శించడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. ఒక నాయకుడిని విమర్శించే ముందు ఆయన రాజకీయ చరిత్ర, ప్రజా సేవ గురించి తెలుసుకో వడం కనీస రాజకీయ సంస్కారమని సూచించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ఖమ్మం జిల్లా రాజకీయా ల్లో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు సండ్ర వెంకట వీరయ్య అని తెలిపారు. తాను నమ్ముకున్న ప్రజల కోసం ఎంతవరకైనా వెళ్లే వ్యక్తిగా ఆయనకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎవరో కొంతమంది చేసిన తప్పులను సండ్ర వెంకట వీరయ్య పై ఆపాదించి విమర్శించడం సరైన పద్ధతి కాదని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్యకు, పిడమర్తి రవికి ఉన్న ప్రజా మద్దతు, రాజకీయ స్థాయి మధ్య వ్యత్యాసం ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. ప్రజల్లో ఒక్కసారి కూడా ప్రజా నాయకుడిగా గెలవలేకపోయిన మీరు.. ఎందుకు గెలవలేకపోయారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇతరులను విమర్శించే ముందు మీ రాజకీయ ప్రస్థానాన్ని ప్రజలు ఎలా చూస్తున్నారో తెలుసుకోవాలి" అని ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అనే భావనతో రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు సండ్ర వెంకట వీరయ్య అని పేర్కొన్నారు. విప్లవ పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా నుంచి పేదల పక్షాన నిలిచిన నాయకుడిగా సండ్రకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి హుందాగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని సూచించారు. సండ్ర వెంకట వీరయ్యపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుంటే మంచిదని హితవు పలికారు. లేనిపక్షంలో ప్రజలే నీకు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి



**కీసర, ఆగస్టు 11, (నినాదం):** ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి కాలనీలలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలకు 400 జాతీయ జెండాలను అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుతూ ఆగస్టు 15న తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని చంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు
### -మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం
### -కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు






**తల్లాడ, ఆగస్టు 11 (నినాదం):** సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు తల్లాడ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు మరిన్ని పుట్టినరోజులు రావాలని, రాగమయి దయానంద్ నాయకత్వంలో సత్తుపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. బిల్లుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డైరీ పుస్తకాలను పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ ఎస్సీ కాలనీలో ఉత్సాహంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయల రాము మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కృషితో సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగు నూరి లక్ష్మ రెడ్డి,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాప సుధాకర్,సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, గుర్రం శ్రీనివాసరావు,యరామల. రాంమోహన్ రెడ్డి,గాదె నరసింహ రావు,తోట రామారావు, తాళ్ల. సుధారాణి,దీవెల వెంకటేశ్వర రావు,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరా రెడ్డి,మాజీ సర్పంచ్ వేమిరెడ్డి క్రిష్ణ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ముకర ప్రసాద్, కాంగ్రెస్ మండల నాయకులు దిరిశల నరసింహ రావు, వడ్డే రామారావు,తుమ్మల పల్లి రమేష్, రాయల రాము, రేగళ్ల రామారావు,ఎర్రి నరసింహ రావు,గోవింద్ శ్రీనివాసరావు,మర్శకట్ల బాబురావు,గణేషుల రవి, అడపా అనిల్,మారెళ్ల మల్లి కార్జున్, తాళ్ల జోషాప్,రుద్రాక్ష రామక్రిష్ణ చారి,కార్యకర్తలు, అభిమానులు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు